www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

## చరిత్ర తెలుసుకుని మాట్లాడాలి..

- కవితకు పీసీసీ చీఫ్ కౌంటర్



**సిద్దిపేట పవర్, హైదరాబాద్ :** తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ పార్టీ చేసిందేమి లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. కవిత అసలు పుట్టింది ఎప్పుడు? కవితకు చరిత్ర తెలుసా? అన్నారు. చరిత్ర తెలుసుకొని కవిత మాట్లాడాలన్నారు. కవితకు విలీనం దినోత్సవంకి ఏం సంబంధం అని ప్రశ్నించారు.

కోమటిరెడ్డి బ్రదర్స్ బాహాటంగా మాట్లాడతారని, కాంగ్రెస్ పార్టీలో కొంత మేర స్వేచ్ఛ ఉంటుందన్నారు. అలాగని రెడ్ లైన్ దాటితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తీన్మార్ మల్లన్న కొత్తపార్టీపై స్పందిస్తూ.. పార్టీలు ఎవరు పెట్టిన స్వాగితిస్తున్నామని, బీసీల కోసం పోరాడే నాయకుడిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను గౌరవిస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలను వ్యతిరేకించారు కాబట్టే తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేసినట్లు చెప్పారు.

సంపుటి: 01 | సంచిక: 145 | హైదరాబాద్ | గురువారం | 18-09-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## పట్టువిడుపులుంటేనే
# పరిష్కారం!
### సాదాబైనామాపై నిపుణుల సూచన

**చట్టం, నిబంధనల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకూడదు**

**ఉదారంగా వ్యవహరిస్తేనే సమస్యకు శాశ్వత పరిష్కారం**

**అమ్మిన వ్యక్తి కూడా అఫిడవిట్ ఇవ్వాలనే నిబంధన రైతుకు ఇబ్బందికరంగా మారే చాన్స్**

**మళ్లీ కోర్టు కేసులు, ఇతరత్రా తలనొప్పులకు అవకాశం**

**దీనిపై సానుకూలంగా ప్రభుత్వం!**

**చుట్టుపక్కల వారిని విచారించి**

**చుట్టుపక్కల వారిని విచారించి క్రమబద్ధీకరించాక నిబంధనగా చేర్చే యోచన.. ప్రత్యేక మార్గదర్శకాలతో ముందుకు వెళ్లాలంటున్న నిపుణులు**




**హైదరాబాద్ సెప్టెంబర్ 17(సిద్దిపేట పవర్):**

సాదా బైనామా.. తెలంగాణ రైతాంగం పరిష్కారం కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్న భూ సమస్య. దాదాపు 9.84 లక్షల దర ఖాస్తులకు సంబంధించిన 11 లక్షలకు పైగా ఎకరాలకు యాజమాన్య హక్కులు ఇచ్చే ప్రక్రియ. దీని అమలు కోసం ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాకపోయినా, ఈ క్రమబద్ధీకరణ విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న, వ్యవహరించాల్సిన తీరుపై చర్చోపచర్చలు జరుగుతున్నాయి. చట్టం, నిబంధనల పేరుతో రైతులపై కఠినంగా కాకుండా అందరి ఆమోదం మేరకు ఉదారంగా వెళ్లడం ద్వారానే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం ..మిగతా 2లో

## ఆర్.ఆర్.ఆర్, ఫ్యూచర్ సిటీ..
# గాలిలో మేడలు

**గ్రూప్-1 అవకతవకలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ నిలిపివేతపై కేటీఆర్ ఫైర్**

**ఆర్.ఆర్.ఆర్ అలైన్‌మెంట్‌లో భారీ స్కామ్... సర్వే నంబర్లతో బయటపెడతామని హెచ్చరిక**

**ఎల్&టీ, ఎమ్మార్, గ్రీన్ కో కేసుల్లో ముడుపుల ఆరోపణలు... సీఎం మీద సంచలన వ్యాఖ్యలు**

**అజారుద్దీన్ ఎమ్మెల్సీ డ్రామా... మైనారిటీ ఓట్ల కోసం కాంగ్రెస్ ప్రయత్నం అని కేటీఆర్ ఆరోపణ**



**హైదరాబాద్ సెప్టెంబర్ 17(సిద్దిపేట పవర్):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ధాటిగా విరుచుకుపడ్డారు. "ప్రజాపాలనలో ప్రజలు లేకపోతే అది ప్రజాస్వామ్యం ఎలా అవుతుంది? రేవంత్ రెడ్డి పాలన ప్రజలకు మేలు చేసేలా లేదు, ముడుపుల పాలనగా మారింది" అంటూ ఆరోపించారు. గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగితే రద్దు చేయలేదని కేటీఆర్ ప్రశ్నించారు. "మా హయాంలో పేపర్ లీక్ అయితే వెంటనే పరీక్ష రద్దు చేసాం. ఇప్పుడు అవినీతి వెలుగులోకి వచ్చినా చర్యలు తీసుకోవడం లేదు. ఎవరిది నియంత పాలన?" అని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ లేక కాలేజీలు మూతపడ్డాయని, ఆరోగ్యశ్రీ డబ్బులు రాక హాస్పిటల్ సేవలు ఆగిపోయాయని, యూరియా కొరతతో వ్యవసాయం దెబ్బతింటోందని దుయ్యబట్టారు.

రేవంత్ రెడ్డి పాలనలో కుటుంబరాజకీయాలు లేవని చెప్పుకుంటే, ఆయన బామ్మర్ది సృజన్ రెడ్డికి రెండు కాంట్రాక్టులు ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. అలాగే సీఎం బంధువులు కల్వకుర్తి ప్రాంతంలో భూములు కొనుగోలు చేసి, ఆ భూములకు లాభం కలిగేలా ఆర్.ఆర్.ఆర్. అలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు. "జైపాల్ రెడ్డి బంధువులకూ ..మిగతా 2లో

## మహిళల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది

**ఆరోగ్యమహిళ క్లినిక్‌ల ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, చికిత్సలు**

**రాష్ట్రవ్యాప్తంగా మాతా-శిశు ఆరోగ్య కేంద్రాల విస్తరణ**

**మహిళల్లో బ్రెస్ట్ కేన్సర్ ఎర్లీ డిటెక్షన్‌పై ప్రత్యేక దృష్టి**

**సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక హెల్త్ క్యాంపులు**

**హైదరాబాద్ సెప్టెంబర్ 17(సిద్దిపేట పవర్):**

రాష్ట్ర మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది, కుటుంబం ఆరోగ్యంగా ఉంటే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. మంత్రి మాట్లాడుతూ, మహిళల కోసం ప్రత్యేకంగా ..మిగతా 2లో



## ప్రజా పాలనలో ప్రజల ఆకాంక్షలకు ప్రాధాన్యం..

**రైతు సంక్షేమానికి కేరాఫ్‌గా తెలంగాణ**

**అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసమే కులగణన**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**కొత్తగూడెం,సెప్టెంబర్ 17(సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్ మరియు చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన మంత్రి కి ఇల్లందు క్రాస్ రోడ్ లో ..మిగతా 2లో




## ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో
# ర్యాగింగ్ కలకలం..

2

**9వ తరగతి విద్యార్థి పుట్టినరోజు వేడుకల్లో ర్యాగింగ్ కలకలం**

**తోటి విద్యార్థుల దాడితో బ్లీడింగ్ – పట్టించుకోని యాజమాన్యం**

**మా బాబు ప్రైవేట్ పార్ట్‌స్‌పై తన్నారని ఆవేదన వ్యక్తం చేసిన తల్లితండ్రులు**

**కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించిన నాచారం పోలీసులు**

## ఆరోగ్యశ్రీ సేవలను వెంటనే
# పునరుద్ధరించాలి

**ఆరోగ్యశ్రీ నిలిపివేత పేదలకు తీవ్ర ఇబ్బంది.. మంత్రి పొన్నం ప్రభాకర్**

**3 ప్రభుత్వం ఇప్పటికే 21 నెలల్లో ₹1,779 కోట్లు చెల్లించింది**

**కొత్తగా 163 వైద్య సేవలు ఆరోగ్యశ్రీలో చేరిక**

**రెండు రోజుల్లోనే ₹100 కోట్లు విడుదల.. పెండింగ్ విడతల వారీగా చెల్లింపు**



**హైదరాబాద్ సెప్టెంబర్ 17(సిద్దిపేట పవర్):**


హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రైవేట్ హాస్పిటల్‌స్‌ను ఉద్దేశించి కీలక ప్రకటన చేశారు. ప్రైవేట్ హాస్పిటల్స్ ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయడం పేద ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మానవీయ కోణంలో హాస్పిటల్ యాజమాన్యాలు వెంటనే వెనక్కి తగ్గి, ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ..మిగతా 2లో

## నిజాం పాలనలో అనేక
# దారుణాలు జరిగాయి

**సర్దార్ పటేల్ ఉక్కు సంకల్పం వల్లే హైదరాబాద్ విలీనం సాధ్యమైందని వెల్లడి**

**గత ప్రభుత్వాలు ఈ చారిత్రక దినాన్ని దశాబ్దాలుగా విస్మరించాయని విమర్శ**

**తమ ప్రభుత్వం వచ్చాకే ఈ వేడుకను చిరస్మరణీయం చేసిందని వ్యాఖ్య**



**హైదరాబాద్ సెప్టెంబర్ 17(సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అందించిన సేవలను స్మరించుకున్నారు. నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో జరిగిన దారుణాలను ఆయన గుర్తుచేశారు. దశాబ్దాల పాటు గత ప్రభుత్వాలు ఈ చారిత్రక దినాన్ని విస్మరించాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఈ విజయాన్ని చిరస్మరణీయం చేసిందని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో బుధవారం జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. "ఈ రోజు, సెప్టెంబర్ 17, ఒక చారిత్రకమైన రోజు. సరిగ్గా ఇదే రోజున దేశం సర్దార్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని చూసింది. భారత సైన్యం హైదరాబాద్ సంస్థానానికి ..మిగతా 2లో

# తీన్మార్ టీఆర్పీ

- కొత్త పార్టీ పెట్టిన ఎమ్మెల్సీ మల్లన్న
- 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం
- పార్టీ జెండాను ఆవిష్కరించిన తీన్మార్ మల్లన్న
- అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం
- ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం
- రాష్ట్ర కార్యవర్గంలో ఎవరెవరు ఉన్నారంటే..!




3



## ఎవరు పార్టీ పెట్టినా స్వాగతిస్తాం

**మల్లన్న కొత్త పార్టీపై మహేశ్ గౌడ్ స్పందన**

**పార్టీ నిర్ణయాలను వ్యతిరేకించడం వల్లే మల్లన్నను సస్పెండ్**

**తెలంగాణ విలీన దినోత్సవానికి, కవితకు ఏం సంబంధం**

**టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

3

## తెలంగాణ సాయుధ పోరాటం
# చాలా గొప్పది

**పబ్లిక్ గార్డెన్స్ లో జరిగిన ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి**

**తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అపూర్వమన్న సీఎం**

**మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వెల్లడి**

**రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న సీఎం**

**కొత్తగూడెం,సెప్టెంబర్ 17 (సిద్దిపేట పవర్):**

ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే తెలంగాణ సాయుధ పోరాటం ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం సభలో ప్రసంగిస్తూ తెలంగాణ ఉద్యమ చరిత్ర, మహిళల పాత్ర, అభివృద్ధి ..మిగతా 2లో





## ప్రజా పాలనలో ప్రజల ఆకాంక్షలకు ప్రాధాన్యం

**మొదటిపేజీ తరువాయి**

గల సింగరేణి గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పూలమొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐ డి ఓ సి కార్యాలయం లో జాతీయ పతాక ఆవిష్కరణ లో కార్యక్రమానికి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జాతీయ పతాక ఆవిష్కరణ చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ప్రజలకు తన సందేశాన్ని అందించారు.. ప్రజా పాలన దినోత్సవం తెలంగాణ చరిత్రలో గర్వకారణమైన రోజు అని, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాదు సంస్థానం భారతదేశంలో కలిసిన చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేస్తుందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులు, ప్రజా పోరాట యోధుల త్యాగం వల్లే నేడు ప్రజాస్వామ్య విలువలు స్థిరపడ్డాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజలే పాలకులు, ప్రజలే అధిపతులు అనే స్ఫూర్తిని ఈ రోజు అందరికీ గుర్తు చేస్తుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.

విద్యుత్తు, నీటిపారుదల, వ్యవసాయం, పరిశ్రమలు, ఐటీ, ఉపాధి, సంక్షేమ రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. ఇందిరమ్మ ప్రజా పాలనలో ప్రజల హక్కులు కాపాడబడుతున్నాయని, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాల ద్వారా రైతు సంక్షేమానికి తెలంగాణ కేరాఫ్‌గా నిలిచిందని పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ.. సీతారామ ప్రాజెక్ట్ తో నీటి కల నెరవేరిందని, ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ స్థాపనతో జిల్లాకు ఖ్యాతి తెచ్చిందని, భద్రాచలానికి రాకపోకల సౌకర్యం కల్పించేలా రైల్వే లైన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, రింగ్ రోడ్, బైపాస్ రోడ్, నేషనల్ హైవే పనులు కూడా ప్రగతిలో ఉన్నాయని వివరించారు. సింగరేణి సంస్థను బలోపేతం చేయడం, భవిష్యత్‌లో థర్మల్ సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం పట్ల ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

తరువాత ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి , విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భగవాన్ విరాట్ విశ్వకర్మ గారు విశ్వశిల్పి, దేవశిల్పి, ఆకాశానికి, భూమికి, దేవాలయాలకు, రథాలకు, ఆయుధాలకు రూపకర్తగా నిలిచారని వివరించారు. బీసీల కుల గణన కూడా ఈ వర్గాలకు గౌరవప్రదమైన స్థానం కల్పించడానికి చేపట్టిన ఒక చారిత్రక అడుగు అని తెలిపారు. కార్యక్రమంలో భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, బీసీ సంఘం నాయకులు వెంకటాచారి , వారాధి సత్య నారాయణ , బసవపాత్రుని తిరుపతి , వారాధి రామాచారి , బి. సాంబయ్య , ఎస్. కృష్ణమాచారి , కూరపాటి లింగాచారి , పొడిచేటి వెంకటాచారి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఆర్.ఆర్, ఫ్యూచర్ సిటీ.. గాలిలో మేడలు

**మొదటిపేజీ తరువాయి**



లాభం చేకూర్చడానికే ఈ మార్పులు జరిగాయి" అని వ్యాఖ్యానించారు.

ఆర్.ఆర్.ఆర్ ప్రాజెక్టును కేటీఆర్ "అతిపెద్ద స్కామ్"గా పిలుస్తూ, త్వరలోనే సర్వే నంబర్లతో సహా బయటపెడతామని చెప్పారు. "ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ అన్నీ గాలిలో మేడలు. సిటీ లేదు, భవిష్యత్తు లేదు - కేవలం డ్రామా మాత్రమే" అంటూ ఎద్దేవా చేశారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు నుంచి ఎల్అండ్‌టి తప్పుకోవడానికి సీఎం బెదిరింపులే కారణమని కేటీఆర్ ఆరోపించారు. "సీఎఫ్‌ఓను జైలుకు పంపుతా అని బెదిరించారు. ముడుపులు అడిగినందుకే ఎల్అండ్‌టి వెళ్లిపోతోంది" అన్నారు. అదే సమయంలో ఎమ్మార్ కంపెనీలో 26 శాతం వాటాను ప్రభుత్వం అమ్మాలని చూస్తోందని, మూసీ ప్రాజెక్టును కూడా వారికి అప్పగించాలనే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు.

పొంగులేటి ఇంటిపై రైడ్ జరిగినా ఒక సంవత్సరం గడిచినా పంచనామా బయట పెట్టలేదని కేటీఆర్ ఆరోపించారు. "నోట్ల కట్టలు లెక్కబెట్టే యంత్రాలు ఎందుకు వెళ్లాయి? ఏమీ దొరకలేదని ధ్రువీకరించండి" అంటూ సవాల్ విసిరారు. అలాగే, మహారాష్ట్ర పోలీసులు హైదరాబాద్‌లోనే డ్రగ్స్ పట్టుకున్నారని, రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణలో వైఫల్యం బహిర్గతమైందని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్పై కూడా కేటీఆర్ వ్యాఖ్యానించారు. "అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ రాదు. కోర్టు పరిధిలో ఉన్న విషయం. క్రికెట్ లో కట్లు కొట్టిన అజార్‌కు రాజకీయాల్లో కూడా కట్ కొట్టారు. జూబ్లీహిల్స్ నుంచి తప్పించడానికే ఎమ్మెల్సీ ఇస్తామని ప్రకటించారు. మైనారిటీ ఓట్ల కోసం ఈ డ్రామా" అని అన్నారు.

కాంగ్రెస్ అధికారం రాకపోతే ప్రజలను నిందించడం తగదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. "మా నాయకుడిని ప్రజలకు సరిగ్గా ప్రమోట్ చేయలేకపోయాము, అది మా తప్పు. కానీ కాంగ్రెస్ పాలనలో ప్రజల కష్టాలు రెట్టింపు అయ్యాయి" అన్నారు. పాద యాత్ర కు ఇంకా కొంత టైం ఉంది. ఎన్నికల కు ఇంకో మూడు ఏండ్లు ఉంది. అందుకే పాద యాత్ర కు తొందరేం లేదు. పాద యాత్ర ఉంటుంది.ప్రస్తుతానికి స్లిమ్ అయ్యేందుకు ట్రై చేస్తున్నాను. కొన్ని రోజుల నుంచి జిమ్ చేయడం కొద్దిగా ఆపేశాను' అని కేటీఆర్ చిట్ చాట్ లో మాట్లాడారు.

## ఆరోగ్యశ్రీ సేవలను వెంటనే పునరుద్ధరించాలి

**మొదటిపేజీ తరువాయి**



నాయకత్వంలో, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకువచ్చిందని చెప్పారు. ఐదు లక్షల ఉచిత వైద్య పరిమితిని పది లక్షలకు పెంచడంతో పాటు, గత 21 నెలల్లో ₹1,779 కోట్లు ప్రైవేట్ హాస్పిటల్స్‌కి చెల్లించిందని వివరించారు.

ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాతే 1,375 వైద్య చికిత్సల చార్జీలు సగటున 22% పెంచబడినట్లు, అలాగే కొత్తగా 163 ఖరీదైన వైద్య సేవలు ఆరోగ్యశ్రీలో చేర్చినట్లు మంత్రి గుర్తుచేశారు. దీంతో పేదలకు మరింత వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈ కొత్త ప్యాకేజీల వల్లే ప్రభుత్వం అదనంగా ₹487.29 కోట్లు ఖర్చు చేస్తోందని వివరించారు. 2014 నుంచి 2023 నవంబర్ వరకు సగటున నెలకు ₹57 కోట్లు చెల్లించగా, 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు సగటున నెలకు ₹75 కోట్లు చెల్లించినట్లు మంత్రి వివరించారు.

ఇప్పటికే రెండు రోజుల్లోనే ₹100 కోట్లు ప్రైవేట్ హాస్పిటల్స్ ఖాతాలో జమ చేసినట్లు కూడా తెలిపారు. పెండింగ్ బకాయిలను విడతల వారీగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ హాస్పిటల్స్ మానవీయ కోణంలో ఆలోచించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యశ్రీ సేవలు పేదలకు ప్రాణాధారం కావడంతో, వాటిని వెంటనే పునరుద్ధరించాలని స్పష్టం చేశారు.

# పట్టువిడుపులుంటేనే పరిష్కారం!

**మొదటిపేజీ తరువాయి**

లభిస్తుందని భూ చట్టాల నిపుణులు చెబుతున్నారు.

**తొలుత మూడు.. ఆ తర్వాత మరిన్ని**

గతంలో ఉన్న ధరణి చట్టం స్థానంలో భూభారతి చట్టం తెచ్చినప్పుడు సాదా బైనామాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మూడు కొత్త అంశాలను చేర్చింది. సమస్య పరిష్కారానికి 2020లో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుని ఉండాలని, 12 ఏళ్లుగా భూమి అనుభవంలో ఉండాలని, సమస్య పరిష్కారమయ్యేటప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు కట్టాలని స్పష్టం చేసింది.

అయితే ఆ తర్వాత చట్టానికి నిబంధనలు తయారు చేసేటప్పుడు అదనంగా మరికొన్ని నిబంధనలు పెట్టారు. సాదా బైనామా పరిష్కరించి 13 బీ సర్టిఫికెట్ ఇచ్చేటప్పుడు స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు ఎంత ఉంటే అంత ప్రభుత్వానికి చెల్లించాలని, సాదా బైనామాపై విచారణ సందర్భంగా కొన్న వ్యక్తితో పాటు అమ్మిన వ్యక్తి కూడా అఫిడవిట్ ఇవ్వాలనే నిబంధనలు విధించారు.

**ఈ అఫిడవిట్‌తోనే తంటా..**

రాష్ట్ర ప్రభుత్వం సాదా బైనామాలను పరిష్కరించే క్రమంలో చట్టంలోని నిబంధనల మేరకు వెళ్తే సన్న, చిన్నకారు రైతాంగానికి చాలా ఇబ్బందులు వస్తాయని భూచట్టాల నిపుణులు చెపుతున్నారు. గత ప్రభుత్వం దరఖాస్తులు తీసుకుని పరిష్కరించకుండా వెళ్లిపోతే, ఈ ప్రభుత్వం సదరు దరఖాస్తులను పరిష్కరించకపోగా, రైతులను ఇబ్బందుల్లోకి నెట్టిందని, కోర్టుల పాలు చేసిందనే అపప్రద మూటగట్టుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. వాస్తవానికి 2007 కంటే ముందు సాదా బైనామాలను పరిష్కరించే సమయంలో అమ్మిన వ్యక్తి సమ్మతి తప్పనిసరి అనే నిబంధన ఉండేది.

కానీ దివంగత వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు ఆ నిబంధనను తీసేశారు. ఎప్పుడో అమ్మిన వ్యక్తి ఇప్పుడు అంగీకరించేందుకు ఇష్టపడక పోవచ్చు కాబట్టి చుట్టుపక్కల రైతులను విచారణ చేసి, లేదంటే గ్రామ పెద్దల స్టేట్‌మెంట్ ఆధారంగా కూడా క్రమబద్ధీకరించేందుకు వెసులుబాటు కల్పించారు. దీనికి తోడు పహాణీలోని సాగుదారు కాలమ్‌లో ఉన్న కొన్న వ్యక్తి పేరును ఆధారంగా పరిగణనలోకి తీసుకునేవారు. 2009-16 వరకు ఇదే పద్ధతిలో సాదా బైనామాలు క్లియర్ చేశారు.




**సాదాబైనామా క్లియరెన్స్ కోసం ఏముండాలంటే...!**

- భూమి రైతు ఆదీనంలో కొనసాగుతుండాలి
- 12 సంవత్సరాలుగా సదరు వ్యక్తి అనుభవంలో ఉండాలి
- కొనుగోలు చేసినట్టుగా పత్రం లేదా పహాణీలోని సాగుదారు కాలమ్‌లో పేరు ఉండాలి.

ఈ నేపథ్యంలో ఇప్పుడు కొన్న వారితో పాటు అమ్మిన వ్యక్తి కూడా అఫిడవిట్ ఇవ్వాలంటే సమస్యను సృష్టించడమేనంటూ, ఆ నిబంధనను తొలగించాలనే డిమాండ్ వినిపిస్తోంది. అయితే ప్రభుత్వం కూడా ఈ విషయంలో సానుకూలంగానే ఉన్నట్టు రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. అవసరమైతే రైతుల నుంచి రాతపూర్వక అభ్యంతరాలు తీసుకోవడంతో పాటు చుట్టు పక్కల రైతులను విచారించాలనేది నిబంధనగా చేర్చాలనే యోచనలో ఉన్నట్టు సమాచారం.

**ఆ దరఖాస్తుల సంగతేంటి?**

సాదా బైనామాల పరిష్కారానికి 2020 అక్టోబర్ 12 నుంచి నవంబర్ 10 వరకు దరఖాస్తులు స్వీకరించారు. 9.84 లక్షల దరఖాస్తులు రాగా కొన్నింటిని అప్పట్లోనే పరిష్కరించినట్టు తెలుస్తోంది. అప్పట్లో వచ్చిన ధరణి చట్టంలో సాదా బైనామాల పరిష్కార అంశం లేనప్పటికీ ఆన్‌లైన్‌లో వచ్చిన దాదాపు 4 లక్షల దరఖాస్తులపై అప్పుడే నిర్ణయం తీసుకున్నారని, అందులో ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులను తిరస్కరించారని తెలుస్తోంది.

అయితే కొత్తగా వచ్చిన భూ భారతి చట్టంలో సాదా బైనామాల పరిష్కారం కోసం 2020లో దరఖాస్తు చేసి ఉండాలని మాత్రమే ఉంది కానీ, అప్పట్లో తిరస్కారానికి గురైతే మళ్లీ పరిశీలించకూడదని లేదు. ఈ చట్టం నిబంధనల్లోనూ దరఖాస్తుల తిరస్కరణ, ఆమోదం గురించిన ప్రస్తావన లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిర్దేశించిన సమయం మధ్యలో ఉన్న దరఖాస్తులన్నింటినీ పరిశీలించి పరిష్కరించాల్సిందేనని నిపుణులు చెపుతున్నారు.

అన్నింటి కంటే ముఖ్యంగా చట్టం, నిబంధనలపైనే ఆధారపడకుండా సమస్యలన్నింటికీ పరిష్కార మార్గం చూపిస్తూ ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించుకుని ముందుకెళ్లాలని సూచిస్తున్నారు. సాదా బైనామాలను ఉదారంగా పరిష్కరించకపోతే మరోమారు పరిష్కారానికి అవకాశం లేదు కాబట్టి రైతులు నష్టపోతారని, మళ్లీ సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి ఉంటుందని వారు చెపుతున్నారు. చెక్‌లిస్టు, ఎంక్వైరీ ఫార్మాట్, ప్రాసెస్ విషయంలో ప్రత్యేక మార్గదర్శకాలు ఇవ్వాలని అంటున్నారు.

**ఉదారంగా వెళ్లడమే మేలు**

సాదా బైనామా అనేది తెలంగాణలో పెద్ద భూసమస్య. 1989 నుంచి నలుగుతున్న సమస్య. అది కూడా చిన్న, సన్నకారు రైతులకు సంబంధించింది. కొన్న మాట వాస్తవమా?.. కాదా?, సాగులో ఉన్నారా?.. లేదా? అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకుని మిగిలిన అంశాల్లో పట్టుదలకు పోకుండా ప్రభుత్వం కొంత ఉదారంగా వ్యవహరించాలి. అదే సమయంలో అవకతవకలు జరగకుండా కూడా జాగ్రత్త తీసుకోవాలి.

**- భూమి సునీల్, భూచట్టాల నిపుణుడు**

**సాదా బైనామా.. కథా కమామిషు**

తెలంగాణ రైతాంగానికి సుపరిచితమైన ఈ సాదా బైనామాల వెనుక సుదీర్ఘ చరిత్ర ఉంది. నిజాం రాజ్యం నుంచి నిన్న మొన్నటి వరకు కూడా రాష్ట్ర రైతాంగం కేవలం తెల్ల కాగితాలపై రాసుకోవడంతో పాటు నోటి మాటలతో వ్యవసాయ భూముల క్రయ విక్రయాలు జరిపింది. వీటినే సాదా బైనామాలంటున్నారు. నిరక్షరాస్యతతో పాటు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ కావాలంటే ప్రభుత్వానికి ఫీజు చెల్లించాల్సి వస్తుందనే కారణంతో కొందరు రైతులు ఈ ప్రక్రియ ద్వారా భూముల యాజమాన్య హక్కును మార్చుకునే వారు. కానీ కొన్ని వ్యక్తికి అధికారికంగా ఎలాంటి హక్కులు వచ్చేవి కావు.

తెలంగాణ (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్)లో తొలిసారిగా 1989లో సాదా బైనామాలను క్రమబద్ధీకరించే ప్రక్రియ మొదలైంది. ఆ తర్వాత 1996, 97.. ఇలా ఇప్పటికి 13 సార్లు ఉచితంగా ఈ తరహా భూములను క్రమబద్ధీకరించారు. ఇక తెలంగాణ ఏర్పడిన తర్వాత 2016, 2017లో కూడా క్రమబద్ధీకరణ జరిగింది. చివరిసారిగా 2020లో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు. ఇప్పుడు ఈ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియనే జరుగుతోంది. అయితే గతానికి భిన్నంగా ఈసారి ప్రభుత్వానికి స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలనే నిబంధన విధించారు.

## మహిళల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది

**మొదటిపేజీ తరువాయి**



ఆరోగ్యమహిళ క్లినిక్స్ ఏర్పాటు చేసి వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ క్లినిక్‌లలో అవసరమైన అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేయించడంతో పాటు, చికిత్స మరియు మెడిసిన్ కూడా అందజేస్తున్నామని వివరించారు.

ఉమ్మడి రాష్ట్రంలోనే 201213లో ప్రారంభమైన మాతాశిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా విస్తరించి, గర్భిణులు, బాలింతలు, పిల్లలకు సమగ్ర వైద్య సేవలు అందిస్తున్నాయని చెప్పారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న కేన్సర్ కేసులు, ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా కనిపిస్తున్న బ్రెస్ట్ కేన్సర్ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, రాష్ట్రవ్యాప్తంగా డే కేర్ కేన్సర్ సెంటర్ల ద్వారా స్క్రీనింగ్, ఎర్లీ డిటెక్షన్ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి వెల్లడించారు. అలాగే ఎన్‌సీడీ క్లినిక్స్ ద్వారా బీపీ, షుగర్, కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులు, కేన్సర్ వంటి సమస్యలతో బాధపడుతున్న మహిళలకు చికిత్స అందిస్తున్నామని చెప్పారు.

మహిళలతో పాటు ట్రాన్స్‌జెండర్ల కోసం మైత్రి క్లినిక్స్ కూడా ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఆరోగ్య రంగంలోనే కాకుండా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ పథకాల అమలులో కూడా మహిళలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'స్వస్థ్ నారీ సశక్త్ అభియాన్' కార్యక్రమానికి మంత్రి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు మహిళల కోసం ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సేవలను మహిళలు తప్పక వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ర్యాగింగ్ కలకలం.

- **9వ తరగతి విద్యార్థి పుట్టినరోజు వేడుకల్లో ర్యాగింగ్ కలకలం**
- **తోటి విద్యార్థుల దాడితో బ్లీడింగ్ – పట్టించుకోని యాజమాన్యం**
- **మా బాబు ప్రైవేట్ పార్ట్‌స్‌పై తన్నారని ఆవేదన వ్యక్తం చేసిన తల్లితండ్రులు**
- **కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించిన నాచారం పోలీసులు**

**హైదరాబాద్ సెప్టెంబర్ 14(సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ నగరంలోని నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్)లో ర్యాగింగ్ ఘటన చోటుచేసుకుని కలకలం రేపింది. 9వ తరగతి చదువుతున్న రిషాంత్ రెడ్డి అనే విద్యార్థి పుట్టినరోజు వేడుకల్లో తోటి విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడినట్లు తెలుస్తోంది. విద్యార్థి తల్లితండ్రులు తెలిపిన వివరాల ప్రకారం, ర్యాగింగ్ సమయంలో తోటి విద్యార్థులు రిషాంత్‌ను తీవ్రంగా ఇబ్బంది పెట్టడమే కాకుండా, అతని ప్రైవేట్ పార్ట్‌స్‌పై తన్నినట్లు ఆరోపించారు. ఈ ఘటనలో విద్యార్థి రక్తస్రావానికి గురైనా, పాఠశాల యాజమాన్యం పట్టించుకోలేదని కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ఘటనపై బాధిత విద్యార్థి తల్లితండ్రులు నాచారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ర్యాగింగ్ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ర్యాగింగ్ వంటి ఘటనలను అరికట్టడంలో నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. ఈ ఘటనతో పాఠశాల భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.




## తెలంగాణ సాయుధ పోరాటం చాలా గొప్పది

**మొదటిపేజీ తరువాయి**



లక్ష్యాలపై మాట్లాడారు.

**మహిళల పాత్ర అపూర్వం – కోటి మందిని కోటీశ్వరులు చేస్తాం**

తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర మరువలేనిదని గుర్తుచేస్తూ, "మహిళల అభివృద్ధికి మేం అండగా నిలుస్తాం. కోటి మందిని కోటీశ్వరులుగా చేయడం మా లక్ష్యం" అని సీఎం రేవంత్ తెలిపారు. తెలంగాణను స్వేచ్ఛ, సమానత్వంలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు.

**విద్య, క్రీడలకు ప్రాధాన్యం – యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి నిధులపై ఫోకస్**

విద్య మాత్రమే భవిష్యత్తుకు దారి చూపే మార్గమని, అందుకే ప్రపంచ స్థాయి విద్యా అవకాశాల కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెడుతోందన్నారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి అయ్యే ఖర్చును ఎఫ్‌ఆర్‌బీఎం నుంచి మినహాయించాలని కేంద్రాన్ని కోరారు. క్రీడల అభివృద్ధికీ అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలిపారు.

**రైతులకు న్యాయం – బీసీలకు 42శాతం రిజర్వేషన్**

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, 48 గంటల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమవుతున్నాయని సీఎం తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, ఇప్పుడు కేంద్రంపై ఒత్తిడి చేస్తున్నామని వెల్లడించారు. కృష్ణా, గోదావరి నదుల జలాల్లో తెలంగాణ వాటాకు సంబంధించి రాజీపడేది లేదని స్పష్టం చేసిన సీఎం, "మన వాటా కోసం న్యాయపోరాటం కొనసాగుతోంది. ఇది తెలంగాణ ప్రజల హక్కు" అని అన్నారు.

**హైదరాబాద్ అభివృద్ధిపై విశేష దృష్టి – మూసీ ప్రక్షాళనకు డిసెంబరులో శ్రీకారం**

హైదరాబాద్‌ను గేట్ ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి, పరివాహక ప్రజలకు మెరుగైన జీవితం కల్పించనున్నామని, ప్రపంచ స్థాయి నిర్మాణాలతో మూసీని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళికను వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు డిసెంబర్‌లో శ్రీకారం చుడతామన్నారు. 30 వేల ఎకరాల్లో "ఫ్యూచర్ సిటీ" నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అయితే కొందరు దీనికి అడ్డంకులు సృష్టిస్తున్నారని, ప్రజలే వారికి బుద్ధి చెప్పాలని రేవంత్ కోరారు.

## నిజాం పాలనలో అనేక దారుణాలు జరిగాయి

**మొదటిపేజీ తరువాయి**



విముక్తి కల్పించి, భారతదేశ గౌరవాన్ని పునఃస్థాపించింది" అని ఆయన గుర్తు చేశారు.

హైదరాబాద్ విమోచన దినం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. "భారతమాత గౌరవం, ప్రతిష్ఠల కంటే ఏదీ గొప్పది కాదు" అని మోదీ వ్యాఖ్యానించారు.

గత ప్రభుత్వాల తీరును పరోక్షంగా విమర్శిస్తూ, "దశాబ్దాలు గడిచిపోయినా ఈ చారిత్రక విజయాన్ని ఎవరూ పెద్దగా జరుపుకోలేదు. కానీ మా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చిరస్మరణీయం చేసింది. మేము ఈ రోజును 'హైదరాబాద్ విమోచన దినం'గా జరపడం ప్రారంభించాం. ఈ రోజు హైదరాబాద్‌లో ఈ వేడుకను ఎంతో గర్వంగా జరుపుకుంటున్నారు" అని తెలిపారు.

1948 సెప్టెంబర్ 17న నాటి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలలో జాతీయ జెండాను ఎగురవేస్తారు.

# తీన్మార్ టీఆర్పీ

- కొత్త పార్టీ పెట్టిన ఎమ్మెల్సీ మల్లన్న
- 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం
- పార్టీ జెండాను ఆవిష్కరించిన తీన్మార్ మల్లన్న
- అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం
- ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం
- రాష్ట్ర కార్యవర్గంలో ఎవరెవరు ఉన్నారంటే..!




**హైదరాబాద్ సెప్టెంబర్ 02(సిద్దిపేట పవర్)**

తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ తన కొత్త రాజకీయ పార్టీకి 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' అనే పేరును ఖరారు చేశారు. హైదరాబాద్ లోని ఓ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో పార్టీని ప్రకటించారు. పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించారు,,.. జెండా పైభాగంలో ఎరుపు రంగు, కింది భాగంలో ఆకు పచ్చ రంగు ఉన్నాయి. జెండా మధ్యలో కార్మిక చక్రాన్ని, దాని నుంచి పైకి లేస్తున్నట్లుగా పిడికిలి బిగించిన అరచేతి చిహ్నంగా పొందుపరిచారు. జెండాపై 'ఆత్మగౌరవం, అధికారం, వాటా' అనే నినాదాన్ని ముద్రించారు. తీన్మార్ మల్లన్న అసలు పేరు చింతపండు నవీన్ కుమార్. ఆయన మొదట జర్నలిస్ట్‌గా పని చేశారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. రాజకీయ ప్రవేశం 2015లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2021 డిసెంబర్ 7న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) లో చేరారు. 2023 నవంబర్ 8న మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి చేరారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు థాక్రే సమక్షంలో చేరారు. 2024లో కాంగ్రెస్ పార్టీ నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అయితే, కులగణనపై దారుణమైన విమర్శలు చేయడంతో 2025 ఫిబ్రవర్ 5న కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ అయ్యారు. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు ఆరోపణలు చేస్తూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఆయన సమాధానం ఇవ్వకపోవడంతో సస్పెన్షన్ వేటు వేశారు. తన కొత్త పార్టీ బీసీ సమాజాన్ని ఏకం చేసి, వారి రాజకీయ, ఆర్థిక హక్కుల కోసం పోరాడే ప్లాట్‌ఫారమ్‌గా రూపొందించానని అంటున్నారు. బీసీల చేతిలో భూములు, సంపద మ, జకీయ అధికారం అమలు చేయడం లక్ష్యమని చెబుతున్నారు. "తెలంగాణ గడ్డ మీద బీసీలు తమకు తాముగా ఒక రాజకీయ పార్టీని తీసుకొచ్చామని బీసీలు ఏకం చేసి, వారి హక్కుల కోసం పోరాడతాము." అని ప్రకటించారు. అయితే మల్లన్న పార్టీ పెట్టడం ఇదే మొదటి సారి కాదు. 2023లో 'తెలంగాణ నిర్మాణ పార్టీ' పేరుతో కొత్త పార్టీ ప్రకటించారు, కానీ అది ముందుకు సాగలేదు. ఇప్పుడు బీసీ ఎజెండాతో కొత్తగా ప్రయత్నిస్తున్నారు. తీన్మార్ మల్లన్న రాజకీయంగా ముఖ్యమంత్రి స్థానాన్నిపొందాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో బీసీ సంఘాల కోసం సభలు నిర్వహించారు. ఇప్పుడు నేరుగా పార్టీ పెట్టడం ద్వారా.. బీసీల్లోని అన్ని కులాలను ఏకంగా చేసి ఆయన రాజ్యాధికారం చేపట్టాలని అనుకుంటున్నారు.

# ఎవరు పార్టీ పెట్టినా స్వాగతిస్తాం

- తీన్మార్ మల్లన్న కొత్త పార్టీపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ స్పందన
- పార్టీ నిర్ణయాలను వ్యతిరేకించడం వల్లే మల్లన్నను సస్పెండ్
- తెలంగాణ విలీన దినోత్సవానికి, కవితకు ఏం సంబంధం
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీ లేదంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో స్పందించారు. కవితకు చరిత్రపై అవగాహన లేదంటూ ఆయన విమర్శించారు. "అసలు కవిత ఎప్పుడు పుట్టారు? ఆమెకు చరిత్ర తెలుసా?" అంటూ సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ విలీన దినోత్సవానికి, కవితకు ఏం సంబంధమని ఆయన నిలదీశారు. చారిత్రక వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అంశంపై కూడా మహేశ్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలను వ్యతిరేకించినందు వల్లే తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేయాల్సి వచ్చిందని ఆయన వివరించారు. అయినప్పటికీ, బీసీల హక్కుల కోసం పోరాడే నాయకుడిగా మల్లన్నను తాను గౌరవిస్తానని అన్నారు. రాజకీయాల్లో ఎవరు పార్టీలు పెట్టినా స్వాగతిస్తామని, మల్లన్న కొత్త పార్టీ నిర్ణయాన్ని కూడా ఆహ్వానిస్తున్నామని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. ఇదే సందర్భంగా పార్టీ అంతర్గత వ్యవహారాలపైనా ఆయన స్పందించారు. కోమటిరెడ్డి సోదరులు తమ అభిప్రాయాలను బాహాటంగానే వెల్లడిస్తారని, కాంగ్రెస్ పార్టీలో ఆ మేరకు స్వేచ్ఛ ఉందని తెలిపారు. అయితే, ఆ స్వేచ్ఛను అలుసుగా తీసుకుని ఎవరైనా 'రెడ్ లైన్' దాటితే మాత్రం ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టంగా హెచ్చరించారు. పార్టీ క్రమశిక్షణను అతిక్రమించే చర్యలను సహించబోమని తేల్చిచెప్పారు.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా శ్రీ బాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు

- ప్రభుత్వ ఆసుపత్రిలో పెషేంట్లకు పండ్ల పంపిణీ
  -బీజేపీ దుబ్బాక మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు దొరగోళ్ల శ్రీకాంత్ యాదవ్-
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్-

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 17 ప్రతినిధి** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలో బీజేపీ దుబ్బాక మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు దొరగోళ్ల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా శ్రీ బాలాజీ దేవస్థానంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, బీజేపీ శ్రేణులతో కలిసి ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం దుబ్బాక ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో పెషేంట్లకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సుపరిపాలన అందిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేండ్లు జీవిస్తూ దేశ సేవలో ఉండాలని ఆకాంక్షిస్తున్నామని మరోసారి పీఎం నరేంద్రమోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నమన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ దుబ్బాక మున్సిపల్ కార్యవర్గం ఆకుల నరేష్, గట్టు ప్రసాద్,మాజీ కౌన్సిలర్ మట్టా మల్లారెడ్డి,రమణ రెడ్డి,గవ్వల రమేష్,మహిళా నాయకురాలు,రాజు,శివ, తదితరులు పాల్గొన్నారు.







# కన్నుల పండుగగా విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవవం

- ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట
- వైభవంగా విశ్వకర్మ జయంతి వేడుకలు
- వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహణ
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి సెప్టెంబర్ :17**

విశ్వకర్మ జయంతి అనేది హిందూ దేవుడు దైవిక వాస్తు శిల్పి అయిన విశ్వకర్మ పుట్టినరోజు నిర్వహించే పండుగ. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న విశ్వకర్మ పూజ నిర్వహిస్తారు. హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డాడు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మంగారి గుట్టపై బుధవారం నాడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట తో పాటు విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేకువ జమున 3 గంటల నుండి వీరబ్రహ్మేంద్రస్వామి బాలాలయం వద్ద గణపతి పూజ స్వస్తి పుణ్యవచనము, గణపతి, నవగ్రహ హోమం, వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, ఉమ్మడి మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మలు అద్భుతమైన నైపుణ్యం కలవాలని తమలోని అద్భుతమైన కలను ఎన్నో శతాబ్దాల కిందటే ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. అనంతరం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు దేవతలతో సహ అన్నింటిని సృష్టించారని ప్రతమ్మ దేవుడు విశ్వకర్మ భగవానుడేనని అన్నారు. గజ్వేల్ మున్సిపాలిటీలోని బ్రహ్మంగారి గుట్టపై బాలాలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించడంతోపాటు, అందరి సహకారంతో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నామన్నారు. భవిష్యత్తులో బ్రహ్మంగారి ఆలయాన్ని మరింత ఉన్నతంగా నిర్మించడానికి నిత్యం దాతల సహకారంతో కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఆలయాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు కొక్కొండ శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షుడు అరుణోజు లక్ష్మణాచారి, ఉపాధ్యక్షుడు గడియారం స్వామి చారి, కోశాధికారి గడియారం నాగరాజు చారి, ప్రచార కార్యదర్శి అరుణోజు శ్రీనివాసచారి, భాస్కరచారి, మన్మయ సంఘం అధ్యక్షుడు గడియారం వెంకటాచారి, ఉపాధ్యక్షుడు గడియారం వెంకటేశం చారి, ప్రధాన కార్యదర్శి విఠలాచారి, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



# నంగునూరులో ఘనంగా మోడీ 75వ జన్మదిన వేడుకలు

**నంగునూరు, సెప్టెంబర్ 17 ( సిద్దిపేట పవర్ )** నంగునూరు మండల పరిధిలో బుధవారం రోజు రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశానుసారం నంగనూర్ మండల అధ్యక్షుడు చౌడు చర్ల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో భారత దేశాన్ని విశ్వగురు గా చేయాలని కంకణం కట్టి ఇప్పటికే అన్ని దేశాలు భారత దేశం అంటే బాస్ అని పిలిపించేలా చేసిన మన ప్రియతమ నేత నరేంద్ర దామోదర దాస్ మోడీ 75 వ పుట్టిన రోజు సందర్భంగా ఆయురారోగ్యాలతో ఉండాలని మన నంగనూర్ మండలం లో శివాజీ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ చేసి స్వీట్స్ పంచుకొని మోదీ గారి జన్మ దిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది మరియు సిద్దిపేట జిల్లా కార్యాలయంలో నంగునూరు మండలానికి చెందిన బీజేపీ కార్యకర్తలు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు పప్పు సురేందర్ రెడ్డి, ముక్కెర శ్రవణ్ కుమార్, సీనియర్ నాయకులు రజినీకర్ రెడ్డి, నరేష్,రత్నాకర్ రెడ్డి, బూరుగు శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, అమెరిశెట్టి ప్రవీణ్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.







# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మిరుదొడ్డి పోలీస్ స్టేషన్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్సై సమిత

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి సెప్టెంబర్ 17**

సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డి పోలీస్ స్టేషన్లో ఎస్సై సమిత ప్రజాపాలన సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసిన ఈ సందర్భంగా సందర్భంగా మిరుదొడ్డి ఎస్ఐ మాట్లాడుతూ అనాది కాలం నుండి తెలంగాణకు అత్యంత వైభవమైన చరిత్ర ఉంది. అఖండమైన వారసత్వం ఉంది. దేశంలోనే పేరు పొందిన శాతవాహన చక్రవర్తుల పాలనకు తొలి మూలాలు తెలంగాణలోనే ఉన్నాయి. తెలుగు తత్వానికి తెలంగాణ అస్తిత్వానికి ఆకృతి ఇచ్చిన కాకతీయ నిర్మాణాత్మక ప్రజారంజక పాలనకు పునాదులు తెలంగాణలోనే ఉన్నాయి. ఇలా గొప్ప చారిత్రాత్మక వారసత్వం, మహోన్నత పాలన విధానాలకు కొలువైన తెలంగాణ, సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషిపట్టుదలతో 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన సువిశాల అంతర్భాగంగా మారి రాచరిక పరిపాల నుండి ప్రజలచే పాలించబడే ప్రజాస్వామ్యం దశలోకి పరివర్తన చెందింది అందుకు యావత్ తెలంగాణ సమాజం అద్భుతంగా కృషి చేసిన నాయకులు ఎందరో అని తెలిపారు.





# పెద్ద గుండవెల్లి లో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయజండా ఆవిష్కరించిన పంచాయతి సెక్రటరీ మురళి

**దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 17 ప్రతినిధి**

ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని పెద్ద గుండవెల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి లింగంపల్లి మురళి జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ప్రజాపాలన దినోత్సవం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బంధువుల బాబురావు, సద్ది రాజిరెడ్డి, గుండెల శంకర్, పరికి బాలా గౌడ్, గూడూరు రవి,సందీప్ రెడ్డి, జలిగం ఇమాన్యుల్, ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షపతి, ఆశా కార్యకర్తలు గుండెల సంతోష, నక్కల రేణుక, గంట శ్యామల కరోబార్ రాము, పప్పీ గ్రామపంచాయతీ పారిశుద్ధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటాం

- మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 17 ప్రతినిధి** తొగుట : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని తొగుట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో సీఎం సహాయానిది ద్వారా మండలంలోని లింగాపూర్ కు చెందిన అక్కారం కిష్టయ్య కు రూ:25వేలు, వెంకట్రావుపేట కు చెందిన కొమ్మెర వేణుగోపాల్ రెడ్డికి రూ:54వేల చెక్కులను అందించారు. కార్యక్రమం లో నాయకులు బండారు స్వామి గౌడ్, పిట్ల వెంకటయ్య, జహంగీర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు





## రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ

**నంగునూరు, సెప్టెంబర్ 17 (సిద్దిపేట పవర్)** నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజు ఉదయం 10 గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు జాతీయ పతాకావిష్కరణ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కార్యాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కంటోన్మెంట్ ను జీహెచ్ఎమ్సీ లో విలీనం చేయండి..

- **కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలైనా జరపండి...**
- **కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ఎమ్మెల్యే శ్రీగణేశ్ విజ్ఞప్తి**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 17 ( సిద్దిపేట పవర్ )** :కంటోన్మెంట్ ను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని లేదా బోర్డు ఎన్నికలైనా జరపాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాధ్ సింగ్ కు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ వినతిపత్రం ఇచ్చారు. కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం ,పరిపాలన సౌలభ్యం కోసం కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసిలో విలీనం చేయాలని, విలీనం ఆలస్యం అయితే కనీసం కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలన్నా నిర్వహించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ రక్షణ శాఖ మంత్రి రాజ్ నాధ్ సింగ్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు నిర్వహించకపోవడంతో పరిపాలన మూలన పడిందని, ప్రజల సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే శ్రీగణేష్ హైదరాబాద్ పర్యటనకు విచ్చేసిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు వివరించారు. ఈ సమస్యతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గంలో నివసిస్తున్న పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చాలని, పేద ప్రజలు నివసిస్తున్న భూములను బదలాయింపు చేసి ఆ భూములను ఫ్రీ హోల్డ్ చేయాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డు కు చెల్లించాల్సిన రూ.1000 కోట్ల ఆర్మీ చార్జీలను వెంటనే విడుదల చేయాలని, తద్వారా నిధుల లేమితో ఇబ్బందులు పడుతున్న కంటోన్మెంట్ బోర్డు కు జవజీవాలు అందించాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ రాజ్నాధ్ సింగ్ కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు.





## తెలంగాణ విమోచన సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి మండల అధ్యక్షుడు అమర్

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి సెప్టెంబర్ 17** సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిడిదొడ్డిలో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మిరుదొడ్డి మండల కేంద్రంలో బిజెపి కార్యాలయం ముందు జాతీయ జెండా ఆవిష్కరించిన బిజెపి మండల అధ్యక్షుడు జిగిరి అమర్ ఈ సందర్భంగా మండలం అధ్యక్షుడు అమర్ మాట్లాడుతూ ఎందరో త్యాగఫలం తెలంగాణ రాష్ట్రం అని తెలంగాణ అమరవీరులను ఎప్పుడు మర్చిపోవద్దని ఈరోజు జాతీయ జెండా ఆవిష్కరానికి కారణం ఎందరో త్యాగ ఫలితం అని ఈ సందర్భంగా ఆయన అన్నారు అనంతరం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ప్రధానమంత్రి కి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మల్లేశం రోశయ్య దేవరాజు రాజు బోయిన రాజు చంద్రకుమార్ సదానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## పిఏసీయస్ కార్యాలయం ప్రజా పాలన దినోత్సవం

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :** జగదేవపూర్ మండల కేంద్రంలోని పి ఏ సి యస్ బ్యాంకు లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. పి ఎ సి యస్ ఆలేటి ఇంద్రాసేనా రెడ్డి జండా చేతుల మీదుగా జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది రాములు సత్యనారాయణ రెడ్డి నాయకులు బుద్ధ నాగరాజు ఇక్బాల్ గాల్ రెడ్డి బుద్ధ మహేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్టైఫండ్ ల విడుదలలో జాప్యం నివారించండి...

- **తెలంగాణ జూనియర్ డాక్టర్ల సంఘం ఆందోళన**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 17 ( సిద్దిపేట పవర్ ):** తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టీ జూడా) రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది జూనియర్ డాక్టర్లు, సీనియర్ రెసిడెంట్లు, సూపర్ స్పెషాలిటీ, డెంటల్ పీజీలు, హౌస్ సర్జన్లు, నర్సింగ్ విద్యార్థుల తరఫున తమ ఆందోళనను వ్యక్తం చేసింది. వేతన భత్యాల (స్టైఫండ్ల) విడుదలలో జరుగుతున్న నిర్లక్ష్యం, ఆలస్యం కారణంగా జూనియర్ డాక్టర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జూనియర్ డాక్టర్ల గాంధీ యూనిట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ అజయ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) ఆధ్వర్యంలో సంస్థలు స్టైఫండ్ల ప్రతిపాదనలు సమర్పించినా, ఆరోగ్య శాఖలో ఆమోదాలు నిలిచిపోతున్నాయని, ఫలితంగా స్టైఫండ్లు సమయానికి అందడం లేదని పేర్కొన్నారు. ఈ ఆలస్యం వల్ల చాలా మంది డాక్టర్లు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారని జూడా పేర్కొంది.తాము చాలామంది భోజనం, అద్దె, ప్రయాణ ఖర్చులు కూడా భరించలేకపోతున్నాం. పరీక్షా ఫీజులు చెల్లించలేని పరిస్థితి ఉంది. స్టైపెండ్లపై ఆధారపడి జీవించే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి అని టీజూడా హైలైట్ చేసింది. ప్రభుత్వానికి ఇప్పటికే అనేక సార్లు విజ్ఞప్తులు చేసినా, ప్రతి నెలా మళ్లీ మళ్లీ ఫాలో అప్ చేయాల్సి వస్తోందని అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆర్థిక కష్టాలను భరించుకుంటూ నిరంతరం పనిచేస్తున్నామని, కానీ అధికారుల నుంచి స్పందన కనిపించడంలేదని తెలిపింది.

**టీ జూడా ముఖ్య డిమాండ్లు ఇవి..:**

1. పెండింగ్‌లో ఉన్న అన్ని స్టైపెండ్లను బకాయిలతో సహా తక్షణమే విడుదల చేయాలి.
2. డీఎంఈ కి నేరుగా స్టైపెండ్ల విడుదల చేసే అధికారం ఇవ్వాలి
3. నెలవారీగా స్థిరమైన టైమ్ బౌండ్ షెడ్యూల్ అమలు చేసి, ఆలస్యాలకు బాధ్యత వహించే విధానాన్ని ఏర్పాటు చేయాలి.

ఇది కేవలం పరిపాలనా అంశం కాదు. ఇది న్యాయం, గౌరవం, మరియు ప్రాణాధారమైన అంశం. ఈ సమస్యను ప్రభుత్వం తక్షణం పరిష్కరించకపోతే, జూనియర్ డాక్టర్లు మరియు ఆరోగ్య సిబ్బంది ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు, ఆందోళనలు చేపట్టవలసి వస్తుందని జూడా ప్రెసిడెంట్ అజయ్ తెలిపారు. రాష్ట్ర వైద్య ,ఆరోగ్య శాఖ మంత్రి తక్షణం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలి అని కోరారు.



## వృత్తి నిబద్ధతతో చేసిన పనులతోనే అధికారులకు గుర్తింపు

- **గాంధీ ఆస్పత్రిలో ఘనంగా మధుసుధాకర్‌రెడ్డి వీడ్కోలు సభ**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 17 ( సిద్దిపేట పవర్ )** : వృత్తి నిబద్ధతతో చేసే సేవలే అధికారులకు శాశ్వత గుర్తింపునిస్తాయని గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వాణి అన్నారు. గాంధీ ఆస్పత్రి సెమినార్ హాలులో బుధవారం రంగారెడ్డి జిల్లా ఫార్మసీ ఆఫీసర్‌గా పదోన్నతి పొందిన మధుసుధాకర్‌రెడ్డి వీడ్కోలు, అభినందన సభ ఉత్సాహంగా జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ వాణి మాట్లాడుతూ... ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది అందించే సేవలను నిరుపేద రోగులు చిరకాలం గుర్తుంచుకుంటారని, క్రమశిక్షణతో పనిచేసిన మధుసుధాకర్‌రెడ్డి మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పదోన్నతి పొందిన మధుసుధాకర్‌రెడ్డిని, కొత్తగా గాంధీ చీఫ్ ఫార్మసీ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాల్‌రెడ్డిని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రవిశేఖర్‌రావు, ఉస్మానియా ఆస్పత్రి ఆర్ఎంఓ-1 జయకృష్ణ, ఆర్ఎంఓలు రజనీ, సుధార్‌సింగ్, ఏడీ ఫ్లోరెన్స్ మెర్లిన్, ఏఓ హేమ, టీజీజీడీఏ గాంధీ యూనిట్ ప్రతినిధులు భూపేంద్రసింగ్ రాథోడ్, కృపాల్‌సింగ్, డాక్టర్ రవి,తెలంగాణ ఫార్మసీ అసోషియేషన్ అధ్యక్షుడు వీరారెడ్డి, ఐఎన్‌టీయుసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, వలిశెట్టి స్వప్న, భాగ్యరేఖ,అనురాధ,అంబుజా,నర్సింహారెడ్డి,నవీన్ తదితరులతో పాటు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

- **ఉత్సాహంగా హైదరాబాద్ విముక్తి దినోత్సవం**
- **బన్సీలాల్ పేట్ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో విశేష కార్యక్రమాలు**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 17 ( సిద్దిపేట పవర్ ) :**

హైదరాబాద్ విముక్తి దినోత్సవం,విశ్వకర్మ జయంతి సందర్భంగా బన్సీలాల్ పేట్ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో ఈరోజు పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.మొదటగా నిజాం పాలన నుండి విముక్తి సాధించిన ఘనతను స్మరించుకుంటూ జాతీయ జెండా ఆవిష్కరణ జరగగా, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అనంతరం విశ్వకర్మ జయంతి, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా పరిశ్రమ రంగంలో కష్టపడుతున్న జీహెచ్ఎమ్సీ పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి సన్మానించారు. ఈ కార్యక్రమం సికింద్రాబాద్ బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ తడిసిన రాజశేఖర్ రెడ్డి, Y. సురేష్, TVN రాజేష్, శీలం శివకుమార్, బంధం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. డివిజన్ అధ్యక్షుడు రామచ మహేష్, బీజేపీ నాయకులు ఎలకొండ శ్రీనివాస్,కే.కృష్ణ,ఎస్.రాజు,దిలారి లక్ష్మీ,అరుణ్ కుమార్, కృష్ణకుమార్,పరమేశ్,అండాలు,లక్ష్మన్, గణేశ్,సాయి కిరన్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, సమాజానికి సేవ చేయడం, కార్మికుల కృషిని గుర్తించడం పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు.





## లంబాడీల ఆత్మగౌరవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**నంగునూరు, సెప్టెంబర్17 (సిద్దిపేట పవర్)**

నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో బుధవారం రోజు ఊర తండాలో చలో హైదరాబాద్ సెప్టెంబర్ 19 శుక్రవారం రోజున జరిగే తెలంగాణ లంబాడీల ఆత్మ గౌరవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది లంబాడీలందరూ స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని మన జాతి ఐక్యతను చాటుదాం అని సిద్దిపేట జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క లంబాడి బిడ్డ తరలి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో భూక్యా బిక్షపతినాయక్ తెలంగాణ గిరిజనసంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, జీవన్ నాయక్ శ్రీకాంత్ నాయక్, సురేష్ నాయక్ శ్రీను, శేఖర్ నాయక్, నవీన్ నాయక్, రాజు, బద్రు శ్రీనివాస్, తిరుపతి, సాయి రవి కృష్ణ, రాజు నాయక్, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ భగవాన్ ఆరాధన మహోత్సవం

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 17 ప్రతినిధి** సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ భగవాన్ ఆరాధన మహోత్సవం పట్టణ స్వర్ణకార సంఘం సభ్యులు పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఎస్సై చారి అన్నారు విశ్వానికి మూలం విశ్వకర్మ ఆరాధన మహోత్సవానికి స్వర్ణకార సభ్యులు పూజా కార్యక్రమం పాల్గొని భగవాన్ యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగిందని స్వర్ణకార సంఘం సభ్యులకు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలుపుతున్నానని అలాగే విశ్వానికి మూలమైన విశ్వకర్మ భగవాన్ ఆరాధన శుభాకాంక్షలు తెలిపారు



## గాంధీలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 17 ( సిద్దిపేట పవర్ ) :** సికింద్రాబాద్‌గాంధీ ఆసుపత్రిలో బుధవారం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్‌డా. వాణి మెయిన్ బిల్డింగ్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డిప్యూటీ సూపరింటెండెంట్‌డా. కె. సునీల్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవిశేఖర్ రావు, సి.ఎస్ ఆర్ఎంవో‌డా. శేషాద్రి, మేనేజర్ వెంకటరమణ, శివరామిరెడ్డి,విభాగాధిపతులు, ఆర్ఎంవోలు, నర్సింగ్‌సిబ్బంది, నాలుగో తరగతి ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



**గాంధీ మెడికల్ కాలేజీలో....**

గాంధీ మెడికల్ కాలేజీ లో బుధవారం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే ఇందిరా మెయిన్ బిల్డింగ్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రవిశేఖర రావు, డా. రాజారాం, ఏవో సుబ్బారావు, హెచ్ఓడీ లు డా.రమాదేవి డా. కోటేశ్వరి, డాక్టర్ సుధారాణి, ఆఫీస్ సిబ్బంది,ఎంపిహెచ్ఓ వేణుగోపాల్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా తెలంగాణ విమోచన దినం

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** జగదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక గాంధీ చౌరస్తా లో తెలంగాణ విమోచన దినం సందర్భంగా బీ ఆర్ యస్ మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యం లో జాతీయ జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం జరిగిన పోరాటంలో తమ జీవితాలను త్యాగం చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదలైందని అన్నారు. రాచరికి వ్యవస్థ నుండి తెలంగాణ సమాజం ప్రజాస్వామిక వ్యవస్థ లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతాం దని అన్నారు. 1947 ఆగష్టు 15 బ్రిటిష్ వారి పాలన అంతమై భారత స్వతంత్యం సంబరాలు జరుపుకున్నారు. కానీ దేశం నడి బొడ్డున ఉన్నా హైదరాబాద్ సంస్థానం ప్రజలకు అదృష్టం లేకుండా పోయింది. హైద్రబాద్ నవాబ్ ఉస్మాన్ అలీఖాన్ తాను స్వతంత్రుని అయ్యానని తాను ప్రకటించారు. ఒక వైపు దేశ్ముకు జాగీర్ దర్ దొరల నుండి వెట్టికజాకిరి విముక్తి కోసం గ్రామీణ ప్రజానీకం మగ్గి పోతుంటే మరో వైపు నిజం అండ దండలతో రజాకార్లు చెలరేగి పోతుంటే ప్రజల మాన ప్రాణాలకు రక్షన లేకుండా పోయిందని భారత్ నడి బొడ్డున హైదరాబాద్ సమస్థానం పై చర్య తీసుకోక తప్పదని నాటి హోం మంత్రి సర్థార్ వల్లభాయ్ పటేల్ నిర్ణయం తో 1948లో సెప్టెంబర్ 13న భారత సైన్యం ఆపరేషన్ పేరిట హైదరాబాద్ వాసులకు స్వాతంత్యం వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి మాజీ ఎంపీపీ బాలేశం గౌడ్ మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఇక్బాల్ కొంపల్లి శ్రీనివాస్ కొంపల్లి మహేష్ రొయ్యల కరుణాకర్ బుద్ధ చిన్న సత్యం గడ్డం కనకయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక మాత అమ్మవారిని దర్శించుకున్న ఎస్ ఆర్ జూనియర్ కాలేజెస్ హైదరాబాద్ జోనల్ ఇంచార్జ్ వెంకట్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 17 ప్రతినిధి** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో శ్రీ రేణుక మాత అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న ఎస్ఆర్ డిజి జూనియర్ కాలేజీ ఇంచార్జ్ చెన్నూరు వెంకట్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నాలుగు సంవత్సరాలుగా అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుందని, అదేవిధంగా కోరిన కోరికలను తీర్చే అమ్మవారు దర్శనమిస్తున్నారని వారు సంతోషం వ్యక్తం చేశారు. అమ్మవారి సేవలో నా వంతు సహాయంగా ఎల్లప్పుడు ముందుంటానని వారు తెలిపారు. ఎస్ ఆర్ స్కూల్ & కాలేజీ ఉద్యోగస్తులకు శ్రీ రేణుకా మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని బహుమానంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక మాత ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, క్యాషియర్ కోంద్ర యాదగిరి, ఎస్సార్ జూనియర్ కాలేజీ అకాడమిక్ ఇంచార్జ్ నాగరాజు, అసిస్టెంట్ జోనల్ హైదరాబాద్ ఇంచార్జ్ మల్లారెడ్డి, సిద్దిపేట ఎస్ ఆర్ డి జి స్కూల్ ప్రిన్సిపల్ సుదర్శన్, ఎస్ ఆర్ కాలేజీ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ వేల్పుల శ్రీనివాస్, ఆర్ టి వి దుబ్బాక నియోజకవర్గం రిపోర్టర్ పరశురాములు (సచిన్), గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పంజ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## గంభీర్ పూర్ లో మాల మహానాడు నూతన కమిటీ



- **గ్రామఅధ్యక్షులు గా మ్యాదరి మనోహర్**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 17 ప్రతినిధి** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పరిధిలో గంభీర్ పూర్ గ్రామంలో మాల మహానాడు నూతన కమిటీ గ్రామఅధ్యక్షులు గా మ్యాదరిమనోహర్. ఉపాధ్యక్షులు జక్కుల రాజు. ప్రధాన కార్యదర్శి నీ రటి నరేష్. కార్యదర్శి గా నీరటి ఎల్లం. ప్రచార కార్యదర్శి గా నీరటి యాదగిరి సలహాదారులుగా మ్యాదరి నర్సింలు( బి ఎస్ పి). యాడారం నరసింహులు మ్యాదరి. బైండ్ల బాలరాజు. కరికే రాములు. జక్కుల సిద్ధిరాములు. నీరటి నరసింహులు . ఏ లక్ష్మణ్. మ్యాదరి కిషన్. ఆసస్వామి. ఆసరాజు. గట్టు కిష్టయ్య. మ్యాదరి నవీన్. నీరటి అక్షయ్. నీరటి ప్రశాంత్. ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల అధ్యక్షులు పోకనాటి సునీల్ కుమార్.మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాకనాటి రాజు. పాకనాటి రామస్వామి సునీల్ కుమార్ మాట్లాడుతూ టీవీ రావు కలలు కన్నా రోజులు మళ్లీ చేద్దాం. కలిసికట్టుగా ఉండి వర్గీకరణ అడ్డుకుందాం. వర్గీకరణ వద్దురా కలిసి ఉంటేనే ముద్దురా అనే నినాదమే మాలల నినాదం మనది. అంబేద్కర్ ఆశయ సాధన కోసం మాలలం ఐక్యంగా ఉండి వర్గీకరణ అభివరు పోరాడుదాం అని ఆయన అన్నారు. పాకనాటి రాజు మాట్లాడుతూ కదలి రండి మాలలు మనకు జరిగిన అన్యాయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి మాలల సత్తా చూపించే వరకు నిద్రపోయేది లేదని ప్రతి మాల బిడ్డలు సైనికుల ప్రతి గ్రామంలో కమిటీల వేసి మన గుండె చప్పుడు ఢిల్లీ దాకా వినిపిస్తాం అంటూ ఆయన తెలిపారు.



# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి వుంది

- **ఎల్లయ్య పల్లీ గ్రామంలో బోర్ పాయింట్ దగ్గర భూమి పూజ**
- **చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**

**సిద్దిపేట పవర్**

కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రజా పాలనతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమైతుంది అని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నకోడూరు మండల పరిధిలోని ఎల్లయ్యపల్లీ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ కాలనిలో తాగునిరు లేక కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్న విషయం యూత్ కాంగ్రెస్ మండల మాజి అధ్యక్షులు ఉడుతా జయంత్ ద్వారా తెలుసుకొని నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణ చొరవతో, ఉమ్మడిజిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు వివేక్ వెంకట స్వామి గారి ఆదేశాల మేరకు గ్రామస్తులతో కలిసి బోర్ పాయింట్ దగ్గర భూమిపూజ చేసి కొబ్బరికాయ కొట్టి బోర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు అనంతరం గ్రామస్తులు మీసం మహేందర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, sc సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, sc సెల్ మండల మాజీ అధ్యక్షులు నముండ్ల వినోద్, ఎల్లయ్య పల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మాసం శేషు,ఉడుతా వేణు,యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుతా ప్రశాంత్,చిన్నకోడూరు మండల సోషల్ మీడియా కోర్డినేటర్ ఉడుతా నాగరాజు యాదవ్,చౌడరాం గ్రామ శాఖ



అధ్యక్షులు గొట్టిపర్తి చంద్ నాయకులు మీసం రాకేష్,ఉడుతా ఆరుణ్,మీసం మహేందర్ గ్రామస్తులు నిమ్మల నరేష్, రామంచ మల్లయ్య,నిమ్మల నర్సయ్య, నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు

### ఈ నెల 22న వర్గల్ క్షేత్రానికి...

# ఎమ్మెల్సీ కవిత రాక

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ :17** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యా సరస్వతి శరన్నవరాత్ర మహోత్సవాల ఆహ్వాన పత్రికను బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అందజేశారు. ఈ మేరకు ఆమె ఈనెల 22వ తేదీన జరగనున్న అంకురార్పణ మహోత్సవానికి హాజరు కానున్నారు. మొదటగా శ్రీ విద్యా సరస్వతి క్షేత్రంలో కవిత ప్రత్యేక పూజలు నిర్వహించి కంకణ ధారణ కార్యక్రమంలో పాల్గొననున్నారు.









# సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవంను ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటున్నాం.....

- **రెవెన్యూ ప్రక్షాళన చేస్తూ భూ భారతి తీసుకొచ్చాం..**
- **భూగ్రామ పరిపాలన అధికారులను నియమించాం.**
- **పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం**
- **ఆరోగ్య శ్రీ 5 నుండి 10 లక్షలకు పెంచుకున్నాం**
- **200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.**
- **రైతు రుణమాఫీ చేశాం**

**సిద్దిపేట బ్యూరో:**

సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవంను ప్రజా పాలన దినోత్సవం గా. జరుపుకుంటున్నామని రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమానికి రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ గౌరవ వందన స్వీకరించి జాతీయ పతాకవిష్కరణ గావించి ప్రజలనుదేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట అమర వీరులకు తెలంగాణ అమరవీరులకు జోహార్లు.. జై తెలంగాణ బైరాన్ పల్లి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి వస్తున్న అని అన్నారు. 1948 ఆగష్టు 27 న వందలాది మంది అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించము అని అన్నారు తెలంగాణ ఉద్యమంలో నీళ్ళు, నిధులు, నియామకాలు ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో వారి ఆశయాలు ముందుకు తీసుకుపోతుంది అని అన్నారు తెలంగాణ సాధన కోసం సకల జనులు పోరాడారు..వారి త్యాగాలు అందరం గుర్తించాలి.. వారందరికీ ధన్యవాదాలు.. అని అన్నారు 2023 డిసెంబర్ 7 న మీ అందరి ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడింది అని అన్నారు ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం..ఇప్పటి వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణాలు దాటాయి అని చెప్పారు ఆరోగ్య శ్రీ 5 నుండి 10 లక్షలకు పెంచుకున్నాం అని అన్నారు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.. 10 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డులు అందించాం అని చెప్పారు . కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాల ద్వారా సున్నా వడ్డీ ద్వారా మహిళ పథకాలు అమలు చేస్తున్నాం అని చెప్పారు ప్రతి పౌరుడు సన్న బియ్యం తినాలని . సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం .. అని అన్నారు 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా,23 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ చేశాం అని చెప్పారు సన్న వడ్ల కి 500 బోనస్ ఇస్తున్నాం.. అని చెప్పారు 10 సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం ఎదురు చూశారు.. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం.. అని చెప్పారు రెవెన్యూ ప్రక్షాళన చేస్తూ భూ భారతి తీసుకొచ్చాం అని చెప్పారు భూగ్రామ పరిపాలన అధికారులను నియమించాం అని చెప్పారు తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా పాడుకుంటున్నాం అని అన్నారు చరిత్ర లో నిలిచే విధంగా పెండింగ్ లో ఉన్న అమరవీరుల స్థూపాన్ని పూర్తి చేస్తాం.. చాకలి ఐలమ్మ తొలి తరం ,మలి తరం ఉద్యమకారులను గుర్తు చేసుకుంటున్నాం అని అన్నారు తెలంగాణ కవులను కళాకారులను గౌరవించుకుంటున్నాం అని అన్నారు సాధించుకున్న తెలంగాణ లో అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా ప్రజా పాలన అందిస్తున్నాం అని అన్నారు

ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృధి కొరకే అని నినదిస్తున్నాం అని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న కార్యక్రమాలు సూక్ష్మ స్థాయిలో ప్రజలకు చేరాలా అందించాలి అని అన్నారు. ముఖ్యమంత్రి గారు చెప్తున్నట్టు గతంలో పేదలకు పంపిణీ చేయడానికి భూములు నిధులు ఉండేవి..ఇప్పుడు ప్రభుత్వం ఇవ్వగలిగేది సంపూర్ణ విద్య..100 శాతం అక్షరాస్యతా.. విద్య కు ప్రథమ ప్రాధాన్యత ప్రభుత్వం అందిస్తుంది అని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి.. సీఎం గారు,నేను , సిఎస్ రామకృష్ణ రావు ,tgpsc చైర్మన్ వెంకటేశం లాంటి వారు ప్రభుత్వ పాఠశాలల్లో నే చదివి వచ్చాం.. అందరూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి అని అన్నారు.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఒక మొక్క నాటి తెలంగాణ లో సిద్దిపేట జిల్లా ప్రథమ స్థానంలో మీకు అభినందనలు తెలియజేస్తున్న అని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ డా. అనురాధ, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ మరియు ఇతర శాఖల సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు





